# బీదపై అన్నివర్గాల్లో పొంగిపొర్లుతున్న అభిమానం!

కావలి నియోజకవర్గం నుంచి పోటీలో వున్న తెలుగుదేశం అభ్యర్థి బీద మస్తాన్‌రావు అప్రతిహతంగా ముందుకు దూసుకుపోతున్నారు. ఆయన కావలి తోపాటు అల్లూరు, బోగోలు, దగదర్తి మండలాలలో పార్టీ పుంజుకోవడం కార్యకర్తలతోపాటు బీద మస్తాన్‌రావుకు విజయంపై ధీమాను కల్గిస్తున్నది. ప్రజల్లో కొంత సానుభూతి వుంది. ఇవన్నీ బీద మస్తాన్‌రావుకు కలిసొచ్చే అంశాలు. దీనికితోడు మచ్చలేని వ్యక్తిత్వం, పేదలతో, సామాన్య ప్రజానీకంతో కలసిపోయే తత్వం వెరసి కావలి నియోజకవర్గంలో ఆయనకు అన్నీ శుభ శకునాలే కనపడుతున్నాయి.



జువ్వలదిన్నెలో ప్రచారం చేస్తున్న మస్తాన్‌రావు.

## అభివృద్ధి శూన్యం

కావలి నియోజకవర్గంలో అభివృద్ధి అనేదే జరగలేదని, గత పాలకుల వైఫల్యం, అధికార పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులకు ప్రజల సొమ్మును దిగమింగేందుకే సమయం సరిపోయిందని విమర్శించారు బీద మస్తాన్‌రావు. తన ప్రచారంలో భాగంగా ఆయన నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. వ్యక్తిగతంగా ఓటర్లను కలుసుకొని తనకు ఓటువేసి గెలిపించాలని కోరుతున్న మస్తాన్‌రావుకు ప్రజలు సాదర స్వాగతం చెబుతున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ కావలిని 450 కోట్లతో అభివృద్ధి చేశామని అధికార పార్టీ నేతలు చెప్పడం విడ్డూరంగా వుందన్నారు. కావలి మండలంతోపాటు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య అధికంగా వుందని, మంచినీటి కోసం ప్రజలు అల్లాడిపోతున్నా కాంగ్రెస్ నేతలకు చీమకుట్టినట్లయినా లేదన్నారు. సాగునీరు అందక రైతులు అగచాట్లు పడ్డారని, ఈ పాపం కాంగ్రెస్‌దేనన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

పట్టణాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తానని, నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కంప్యూటర్ రంగంలో ఉచిత శిక్షణ, మహిళలకు టైలరింగ్, ఎంబ్రాయిడరీలో శిక్షణనిచ్చి వారు సొంత కాళ్లపై నిలబడేలా తీర్చిదిద్దినట్లు వివరించారు.



పార్టీలో చేరుతున్న కార్యకర్తను ఆహ్వానిస్తున్న మస్తాన్‌రావు.

స్థానాన్ని కైవసం చేసుకొంటాడనే ధీమా ప్రజల్లో వ్యక్తమవుతున్నది. నిస్వార్థ సేవకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన బీద మస్తాన్‌రావును పార్టీలకు అతీతంగా ప్రజలు గౌరవిస్తున్నారు. ఆదరించి బాసటగా నిలుస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, యువకులు ఆయనపై నమ్మకంతో ఓటువేసి ఈ ఎన్నికలలో మస్తాన్‌రావుకు అఖండ విజయం సాధించి పెట్టాలన్న నిర్ణయానికి వచ్చేసినట్లు తెలుస్తున్నది. ఆ వాతావరణం కావలి నియోజకవర్గ ఓటర్లలో కన్పిస్తున్నది.

## మిత్రుల కలయిక కొండంత అండ

నియోజకవర్గంలో గత కొంత కాలంగా పార్టీకి దూరంగా వున్న సీనియర్ నేతలంతా కలసి వచ్చి పార్టీ కోసం శ్రమించడం, మిత్రపక్షమైన సిపిఎం, సిపిఐ పార్టీల వారు బీద మస్తాన్‌రావును ఎలాగైనా గెలిపించాలన్న పట్టుదలతో ప్రచారం నిర్వహిస్తుండడం మస్తాన్‌రావుకు కొండంత బలాన్నిస్తుంది. ప్రజారాజ్యం, బిజెపి, కాంగ్రెస్‌ల నుంచి పలువురు కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆయనకు మద్దతు తెలుపుతుండడం తెలుగుదేశానికి కొత్త ఉత్సాహాన్నిస్తుంది. పలువురి కలయిక వల్ల కావలి పట్టణం పట్ల సానుకూలత వ్యక్తమవుతోంది ప్రజల్లో. అల్లూరు నియోజకవర్గం నుంచి గతంలో పోటీచేసి విజయం సాధించలేక పోయిన ఆయన పట్ల

## సేవకుడిలా వచ్చా ఆశీర్వదించండి!

బీద కుటుంబంలో పుట్టి, కష్టపడి పైకి వచ్చా. డబ్బు సంపాదనకు రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదు. కావలి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు వచ్చా, ఆశీర్వదించి గెలిపించాలని కోరుతున్న బీద మస్తాన్‌రావు



మస్తాన్‌రావుకు దీవెనలు అందజేస్తున్న పెద్ద ముత్తయిదువ.

## కావలిలోనూ సేవలు కొనసాగుతాయి

బిఎంఆర్ ట్రస్టు ద్వారా పార్టీలకు అతీతంగా బోగోలు, అల్లూరు, దగదర్తి మండలాల్లో స్వంత నిధులతో అందిస్తున్న విద్య, వైద్యసేవలు, ఉపాధి శిక్షణ కార్యక్రమాలను కావలిలోనూ చేపడుతున్నట్లు ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు బీద మస్తాన్‌రావు. ఇప్పటికే పలు గ్రామాల్లో కంటి శస్త్ర చికిత్సలు, వైద్యశిబిరాలు ఉచితంగా చేపట్టామని నిరుద్యోగ యువతకు

## మస్తాన్‌రావుకు బ్రహ్మరథం

తెలుగుదేశం కావలి నియోజకవర్గ అభ్యర్థి మస్తాన్‌రావుకు కావలి పట్టణంతోపాటు అన్ని ప్రాంతాలలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. పూలమాలలు, హారతులతో హార్ధిక స్వాగతం చెబుతున్నారు. తీరప్రాంతాలలోనూ అనూహ్య స్పందన కన్పిస్తున్నది.

## ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తా

కావలి నుంచి పోటీచేస్తున్న తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించినట్లయితే నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తున్నారు బీద మస్తాన్‌రావు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో వుండి ఏ కష్టం వచ్చినా ఆదుకొంటానని, అండదండలు అందిస్తానని చెప్తున్న బీద మస్తాన్‌రావు మాటలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతున్నాయి. గెలిపించాలన్న పట్టుదలను ప్రజల్లో కల్గిస్తున్నది. దీంతోపాటు దగదర్తి, పెద్దపుత్తేడు, చెన్నూరు, తురిమెర్ల తదితర గ్రామాలకు చెందిన వివిధ పార్టీల వారు బీద మస్తాన్‌రావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరి ఆయన విజయానికి అలుపెరగకుండా పని చేయడం కన్పిస్తున్నది.

## పట్టణాన్ని అభివృద్ధి చేస్తా

కావలి పట్టణవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన బీద మస్తాన్‌రావు వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని హామీ ఇస్తూ ముందుకు వెళ్తున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సాగిన అవినీతి, అక్రమాలను తూర్పారబడుతున్న ఆయనకు పెద్ద ఎత్తున ప్రజలు హర్షధ్వానాలతో తమ మద్దతు తెలుపుతున్నారు. ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ నేతలు అవినీతితో కోట్లకు పడగలెత్తారని, సైకిల్ కూడా లేని వాళ్లు ఈ ఐదేళ్లలో లక్షల రూపాయలు సంపాదించారని విమర్శించారు. అలాంటి కాంగ్రెస్ పార్టీని ఓడించి తెలుగుదేశం పార్టీని గెలిపించినట్లయితే



మస్తానయ్యను అభిమానంతో హత్తుకున్న వృద్ధురాలు.



ప్రచారంలో చిన్నపిల్లాడిని ముద్దాడుతున్న మస్తాన్‌రావు.

# సర్వేపల్లిలో ఆదాల ప్రభంజనం!

సర్వేపల్లి నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో ముందు వరుసలో వున్నారు. ఇతర పార్టీల అభ్యర్థుల కంటే ధీటుగా ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నియోజకవర్గ ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు.

సర్వేపల్లి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా గడిచిన అయిదు సంవత్సరాల కాలంలో అభివృద్ధిలో ఎంతో పురోగతి సాధించి అగ్రస్థానంలో నిలిచింది. నియోజకవర్గ అభివృద్ధికి ఆదాల ప్రభాకర్‌రెడ్డి చేసిన కృషి మరువలేనిది. పారిశ్రామిక రంగంలో సర్వేపల్లి నియోజకవర్గానికి ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చి పెట్టిన వ్యక్తి ఆదాల ప్రభాకరరెడ్డి. సర్వేపల్లి నియోజకవర్గంలో పారిశ్రామిక ప్రగతికి కృష్ణపట్నం పోర్టు తొలి మెట్టు. వెంకటాచలం మండల కేంద్రం నుంచి రైల్వేలైను, రవాణా సౌకర్యం కోసం నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం, కృష్ణపట్నం సమీపంలో రెండు అల్ట్రామెగా విద్యుత్‌పవర్ ప్లాంటులు మంజూరు చేయించిన ఘనత ఆదాలకే దక్కుతుంది.

ప్రభుత్వ నిధులతో చేపట్టే పథకాలతోపాటు స్వంత నిధులతో కూడా పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న మహోన్నతవ్యక్తి ఆదాల ప్రభాకర్‌రెడ్డి. ఆదాల ప్రభాకర్‌రెడ్డి ట్రస్టు ద్వారా మహిళలకు కుట్టు శిక్షణ, ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరైన గృహాలకు ఉచితంగా ఇసుక రవాణా వంటి అనేక ప్రజా వుపయోగ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన వ్యక్తి ఆయన. సర్వేపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో, తిరిగి ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల బరిలో నిలబడ్డారు. తన హయాంలో నియోజకవర్గానికి మంజూరు చేయించిన పనులు, అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలే తనకు విజయం చేకూర్చిపెడతాయని ఆయన చెబుతున్నారు.

## కాల్వల ఆధునీకరణ

సర్వేపల్లి నియోజకవర్గంలో వుపయోగంలో లేని అనేక చెరువులు, కాల్వల ఆధునీకరణ, మరమ్మత్తులు, లైనింగ్ పనులకు శ్రీకారం చుట్టిన ఘనత ఆదాల ప్రభాకర్‌రెడ్డిది. కాల్వలు మరమ్మత్తులకు గురికావడం వలన పొలాలకు సకాలంలో సాగు నీరందక పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురికావడంతోపాటు ఆర్థికంగా కూడా నష్టపోయేవారు. నియోజకవర్గం పరిధిలోని రైతులు పడుతున్న కష్టాలు, ఇబ్బందులు కళ్లారా చూసిన ఆదాల ప్రభాకర్‌రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుంచి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి చెరువులు, కాల్వలను ఆధునీకరించేందుకు కృషి చేశారు.



పొదలకూరులో జడ్పీ చైర్మన్, మాజీచైర్మన్‌లతో కలసి ప్రచారం చేస్తున్న ఆదాల.

## కోడూరు చెరువుకు మహర్దశ!

సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని పలు చెరువులకు ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యేగా వున్న హయాంలో మహర్దశ కలిగింది. తోటపల్లి గూడూరు మండలంలోని ఈదూరు - కోడూరు గ్రామాలకు జాయింట్‌గా వున్న చెరువుకు ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత 7 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మరమ్మత్తులు చేయించారు. ఆ నిధులతో చెరువు లైనింగ్ పనులతో పాటు ఆయకట్టుదారులకు సంబంధించిన నీటిపారుదల కాల్వల మరమ్మత్తులు చేయించడంలో కీలకపాత్ర పోషించారు ఆదాల.



ఆదాలకు దిష్టి తీస్తున్న మహిళ.

రైతులు సాగు చేసుకొంటున్న భూములకు కొరత లేకుండా సాగునీరు అందుతుందని నియోజకవర్గ రైతులు ఆదాల ప్రభాకర్‌రెడ్డిని కొనియాడుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన ఆదాల ప్రభాకర్‌రెడ్డికి తప్పకుండా విజయం చేకూర్చి పెడతామంటూ రైతులు హామీ ఇస్తున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ ఎటువంటి స్వార్థం లేకుండా ప్రజాసేవ చేస్తూ అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పాలన అందిస్తున్న ఆదాలకు గ్రామీణ ప్రాంత ప్రజలు జేజేలు పలుకుతున్నారు.

## మహిళలకు చేయూత!

సర్వేపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి తన చారిటబుల్ ట్రస్టు ద్వారా నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ మహిళలకు ఉపాధి కల్పించాలన్న సంకల్పంతో కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ శిక్షణా కేంద్రాల్లోనూ కుట్టుశిక్షణ, బ్యాగుల తయారీ, అల్లికలు తదితర అంశాలపై వృత్తిపరమైన శిక్షణ ఇప్పించి వారికి ఆర్థికంగా చేయూతనందించారు. ప్రత్యేకంగా ప్రభుత్వం ద్వారా ఉపాధి కల్పించడంతో పాటు ట్రస్టు ద్వారా ఆర్థికంగా సహకారం అందించారు ఆదాల ప్రభాకర్‌రెడ్డి.



ఆదాలకు మంగళహారతులు ఇస్తున్న గ్రామీణులు.

## విజయం మాదే

సర్వేపల్లి నియోజకవర్గంలో తప్పకుండా విజయం సాధించి తీరుతామని ఎన్నికల బరిలో వున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మనుబోలు, పొదలకూరు, వెంకటాచలం మండలాల్లోని పలు గ్రామాలలో ఆదాల పర్యటించారు. రాష్ట్ర చరిత్రలో ఎనడూ లేని విధంగా ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి అభివృద్ధి పథాన తీసుకెళ్లారన్నారు. ఈ అభివృద్ధిని చూసే ప్రజలు ఓట్లు వేసి గెలిపించి తిరిగి రాజశేఖర్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దురుద్దేశంతో సర్వేపల్లి నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఆరోపణలు చేస్తున్నారని, గ్రామాలలోకి వెళ్లి ఒకసారి చూస్తే ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందన్న విషయం వెల్లడవుతుందన్నారు. తాను చేసిన అభివృద్ధి పనులు చూసి ఓర్వలేకనే ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. గడిచిన అయిదు సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో నీతివంతమైన పాలన అందించామని అన్నారు. కోట్ల రూపాయల వ్యాపారాలను సైతం వదులుకొని రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవ చేస్తున్నా న్నారు.



ప్రచారంలో మహిళలకు ఆదాల వినయపూర్వక నమస్కారాలు.

## గ్రామాలలో ఘన స్వాగతం

ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాలకు వెళ్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డికి మహిళలు కర్పూర హారతులు పట్టి ఘనస్వాగతం పలుకుతున్నారు. ప్రచారానికి వెళ్లిన ప్రతిచోట పూలమాలలు వేసి వూరేగింపులు జరుపుతున్నారు. మహిళలు పోటీపడి కుంకుమ దిద్ది దీవిస్తున్నారు. ఆదాల ప్రభాకర్‌రెడ్డి నిర్వహిస్తున్న ఎన్నికల రోడ్‌షో ప్రచారంలో స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు ప్రజలు. సేవా దృక్పథం కలిగిన ఆదాల గెలుపు తథ్యమని నియోజక వర్గ ప్రజలు భావిస్తున్నారు.

# ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించండి!

## అరాచకం



కార్పొరేషన్ ఎన్నికల సమయంలో పత్రికా విలేఖరులను దుడ్డుకర్రలతో చావబాది తాపీగా సిగరెట్ తాగుతూ నడిచివెళ్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి.

నెల్లూరంటే ఒకప్పుడు నాగరికతకు మారుపేరు
కాని ఇప్పుడు...
అరాచకం, ఆటవికం, అవినీతి, అక్రమార్జన,
అవాంఛనీయ పరిస్థితులు...
ఎన్నాళ్లీ దుష్ట సంస్కృతి?
ఓటు వేసే సంకల్పం పూనుదాం
నగరంలో నరకాసుర రాజ్యాన్ని
అంతం చేసి ప్రజారాజ్యాన్ని స్థాపిద్దాం...

## ఆటవికం



మునిసిపల్ కార్పొరేషన్ సమావేశంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు చేసిన దాడికి సొమ్మసిల్లి స్పృహతప్పి పడిపోయిన మాజీ మేయర్ పులిమి శైలజారెడ్డి

## అవాంఛనీయం



మహిళా కార్పొరేటర్ భానుశ్రీని మేయర్ కుర్చీలో చూడాలన్న కోరికతో, గత మూడేళ్లుగా మునిసిపల్ పాలనను ఎంతగా భ్రష్టు పట్టించిందీ నెల్లూరు ప్రజలందరకూ తెలుసు. ఒక మహిళ మనసు రంజింపచేయడానికి ఎందరో మహిళలను వేధించడం అందరమూ చూశాం!

## అవినీతి




హైదరాబాద్ నగరంలో అత్యంత విలాసవంతమైన బంజారాహిల్స్‌లో నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి నిర్మించిన ప్యాలెస్ వంటి భవనం. తన ఆస్తుల జాబితాలో ఇదే కాదు, ఇంకెన్నో చేర్చలేదాయన.

## ఇదీ నిజరూపం



ప్రజల సమక్షంలో ఒక ప్రజాప్రతినిధి వేషం ఇదీ!

**- నెల్లూరు జనజాగృతి సమితి**

# విజయబాటలో ఆనం వెంకటరమణారెడ్డి!

నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆనం వెంకటరమణారెడ్డి అటు ప్రచారంలోనూ ఇటు ప్రజాభిమానంలోనూ పి.ఎస్.ఎల్.వి రాకెట్‌లా దూసుకపోతున్నారు.



ప్రచార సభలో మాట్లాడుతున్న వెంకటరమణారెడ్డి.

## మెగాస్టార్ రోడ్‌షో సూపర్ హిట్!

17వ తేది రాత్రి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని పొదలకూరురోడ్డు ప్రాంతంలో జరిగిన మెగాస్టార్ చిరంజీవి రోడ్‌షోకు జనం పోటెత్తారు. ఐదు గంటలు ఆలస్యంగా 'అన్నయ్య' నెల్లూరు చేరుకొన్నా రాత్రి పదిగంటలైనా పిల్లలు, మహిళలు, యువతీ యువకులు కేరింతల మధ్య పొదలకూరురోడ్డులోని లేక్‌వ్యూ కాలనీ, పద్మావతి సెంటర్, డైకస్ రోడ్డు ప్రాంతాల్లో యువకులు ద్విచక్ర వాహనాలకు పార్టీ జెండాలు పెట్టుకొని తిరుగుతూ సందడి సృష్టించారు. చిరంజీవి పార్టీ విజయ సూచిక చూపిస్తూ పార్లమెంట్, అసెంబ్లీ రూరల్, సిటీ అభ్యర్థులు రామచంద్రయ్యగౌడ్, ఆనం వెంకటరమణారెడ్డి, శ్రీధర్‌కృష్ణారెడ్డిలను ప్రక్కన పెట్టుకొని ప్రజలకు పరిచయం చేశారు. మెగాస్టార్ రోడ్‌షో ఆనం వెంకటరమణారెడ్డికి కొండంత బలాన్ని చేకూర్చిందనవచ్చు.



అభిమానుల మధ్య ఆనందంగా వెంకటరమణారెడ్డి.

## ప్రచారంలో ప్రత్యేక పంథా

ఆనం వెంకటరమణారెడ్డి రూరల్ నియోజకవర్గంలో చేస్తున్న ప్రచారం వినూత్నంగా వుంది. ప్రజారాజ్యం పార్టీ అభిమానులతో కలసి గడప గడపకు ఓపిగ్గా వెళ్లి తనకు తాను పరిచయం చేసుకొని చేస్తున్న ప్రచారానికి మహాదరణ లభిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లోని ఓటర్లు ప్రజారాజ్యం పార్టీకి ఓటు వేసి మార్పు తీసుకోరావాలని అభ్యర్థిస్తున్నారాయన. పార్టీ మేనిఫెస్టోలోని వందకే వంటింటి సరుకులు, ఇతర ప్రయోజనాలను వివరిస్తున్నప్పుడు ప్రజారాజ్యం పార్టీకి ఒకసారి ఎందుకు ఓటెయ్యకూడదన్న ఆలోచన ఓటర్లలో కలుగుతుంది.

## భక్తవత్సలరెడ్డి ప్రచారం సగం బలం

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని గ్రామాల్లో తనకున్న పాత పరిచయాలను గుర్తుచేస్తూ వెంకటరమణారెడ్డి తండ్రి భక్తవత్సలరెడ్డి 80ఏళ్ల వయస్సులోనూ ఓపిగ్గా చేస్తున్న ప్రచారానికి అద్భుత స్పందన లభిస్తుంది. భక్తవత్సలరెడ్డి చేసిన మంచి పనులను ప్రజలు ఆయనకు గుర్తుచేస్తున్నప్పుడు ఆయన భావోద్వేగానికి లోనవుతున్నారు. ఆనం వివేకానందరెడ్డి, ఆయన సోదరులు ఇష్టారాజ్య ప్రవర్తనను వివరిస్తూ ప్రజారాజ్యం పార్టీ ఆశయాలను ప్రజలు గుర్తుంచుకోవాలని కోరుతూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

## ప్రతి ఊళ్లో బ్రహ్మరథం

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కోడూరుపాడు, నారాయణరెడ్డిపేట, నవలాకులతోట, సౌత్‌రాజుపాళెం, ధనలక్ష్మీపురం, కాకుపల్లి, కల్లూరుపల్లి, పెనుబర్తి, మాదరాజుగూడూరు, గొల్లకందుకూరు, సజ్జాపురం, కొత్తవెల్లంటి, పాత వెల్లంటి, ములుమూడి, కందమూరు, సౌత్‌మోపూరు, ఉప్పుటూరు, కొమ్మరపూడి, దేవరపాళెం, ఆమంచర్ల, కొత్తూరు, దొంతాలి, బుజబుజనెల్లూరులలో వెంకట రమణారెడ్డి ఎక్కడకు వెళ్లినా మహిళలు పూలవర్షం కురిపించి, బొట్టుపెట్టి, హారతులు పట్టి స్వాగతిస్తున్నారు. తమ కష్టాలు ఆయనకు చెప్పుకొంటూ చిరంజీవికి బాసటగా నిలబడతామంటున్నారు.



ప్రజారాజ్యం పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతున్న ఆనం భక్తవత్సలరెడ్డి.

## ఊపు తెచ్చిన నాగబాబు

గతవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని గ్రామాల్లోని వీధి వీధుల్లో తిరుగుతూ నాగబాబు నిర్వహించిన రోడ్‌షో ఓటర్లలో ఉత్సాహాన్ని నింపింది. గ్రామీణులు తమ ముందుకు వచ్చి ఓట్లడగడంతో నాగబాబు ఆనంద పరవశులయ్యారు.

## రైలింజన్ గుర్తుతో ప్రచారం

ప్రజారాజ్యం పార్టీ కార్యకర్తలు, మహిళలు, యువకులు ప్రతినిత్యం ఇంటింటికి తిరిగి రైలింజన్ గుర్తును చూపిస్తూ ఓట్లడుగుతున్నారు. ఓటర్లు అంతకంటే ముందుగానే రైలింజన్ ప్రజారాజ్యం గుర్తు అని తమకు తెలుసంటున్నారు.

## నగరంలో విశేష స్పందన

గ్రామీణ నియోజకవర్గ పరిధిలోనికి వచ్చే లేక్‌వ్యూ కాలనీ, సొరాయి అంగడి సెంటర్, మూలాపేట, మద్రాస్ బస్టాండ్, ఫత్తేఖాన్‌పేటల్లో ఆనం వెంకటరమణారెడ్డి జరిపిన పాదయాత్రకు విశేష స్పందన వచ్చింది. ఈ ప్రాంతాల్లో నివసించే మైనార్టీ మహిళలు తమ ఇళ్ల ముందుకు వచ్చిన వెంకటరమణారెడ్డి నిండుమనస్సుతో ఆశీర్వదించారు. మైనార్టీల సంక్షేమాన్ని ప్రజారాజ్యం పార్టీ మర్చిపోదని వారి కుటుంబాల అభివృద్ధికి పార్టీ, తనూ తమశక్తి వంచన లేకుండా కృషిచేస్తామని ఆనం వెంకటరమణారెడ్డి ఈ సందర్భంగా మైనార్టీలకు వాగ్దానం చేశారు.



మహిళలతో కలసి ప్రచారంలో వెంకటరమణారెడ్డి.

## ఎసి సుబ్బారెడ్డి పేరు నిలబెడతా!

తన ప్రచారంలో భాగంగా ఆనం వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ చెట్టు పేరు చెప్పి కాయలమ్మినట్లు స్వర్గీయ ఎసి సుబ్బారెడ్డి పేరు చెప్పుకొని అందలాలు ఎక్కిన ఆనం సోదరులు కోట్ల రూపాయలు వెనకేసుకొని తన తాతకు చెడ్డ పేరు తీసుకొచ్చారన్నారు. మునిసిపల్ ఛైర్మన్‌గా తన తాత వేసిన మట్టి రోడ్ల నాణ్యతచూసి బ్రిటిష్‌వాళ్లు సైతం అబ్బురపడ్డారని; అయితే నేడు ఆయన పేరు చెప్పుకొని పదవులు పొందిన వివేకానందరెడ్డి నగరాన్ని భ్రష్టు పట్టించారని విమర్శించారు. ఒకప్పుడు నెల్లూరు మునిసిపాలిటీని ఫస్ట్ అని చెప్పేవారని ఇప్పుడు వరస్ట్ అనుకొనేలా అభివృద్ధి చేశారని వ్యంగ్యంగా చెప్పారు. వీరి హయాంలో నెల్లూరు నగర మహిళలకు, మహిళా ప్రతినిధులకు రక్షణ లేదని వాపోయారు. తన తండ్రి భక్తవత్సలరెడ్డి ఏనాడు పదవుల కోసం ప్రాకులాడలేదని, తమ కుటుంబం ప్రజా సేవే పరమావధిగా బ్రతికిందని ఆనం సోదరులు వివేకానందరెడ్డి, రామనారాయణరెడ్డిలా అవినీతి, అక్రమాలతో కోట్లాది రూపాయలు ఆర్జించి ఖరీదైన జీవనాన్ని కొనసాగించడం లేదన్నారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే అభివృద్ధి పనులు విస్తృతంగా చేపట్టి తాత పేరు నిలబెడతానని, రూరల్ ప్రజలకు అండగా నిలబడతానని వెంకట రమణారెడ్డి చెప్పినప్పుడు జనం నుంచి విశేష స్పందన లభించింది.



వెంకటరమణారెడ్డిని ప్రజలకు పరిచయం చేస్తున్న మెగాస్టార్.

# మేకపాటి రాజమోహన్‌రెడ్డికి ప్రజామోదం!

ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటూ తన పర బేధాలు చూపకుండా, అన్నివర్గాల ప్రజలతో మమేకం అవుతూ ప్రజాసేవలో తనకంటూ ప్రత్యేక



మహిళా ఓటరుకు రాజమోహన్‌రెడ్డి వినయపూర్వక నమస్కారం.

స్థానాన్ని, అభిమానాన్ని సంపాదించుకొన్న నాయకుడు మేకపాటి రాజమోహన్‌రెడ్డి. అధికారంలో వున్నా లేకపోయినా ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని చేతనైనంతలో పేదవారికి సహాయపడుతూ అందులోనే ఆనందాన్ని పంచుకొంటున్న వ్యక్తి నెల్లూరు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి మేకపాటి. వెనుకబడిన ప్రాంతంలో సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఆయన కృషి, పట్టుదలతో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించి ఉన్నత స్థితికి చేరుకొన్నా ఏనాడు పుట్టిన ఊరును, పల్లె ప్రజల కష్టాలను మరువకుండా గ్రామాభివృద్ధికి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవచూపే వ్యక్తి మేకపాటి రాజమోహన్‌రెడ్డి. పుట్టిన గడ్డను, సొంత జిల్లాను అభివృద్ధి పరచాలన్న లక్ష్యంతో నెల్లూరు పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న రాజమోహన్‌రెడ్డికి ప్రజలు సంపూర్ణ మద్దతు అందిస్తూ జయీభవ... విజయీభవ అని ఆశీర్వదిస్తున్నారు.

## సమర్థతే ఆయుధం

గత 26 సంవత్సరాలుగా రాజకీయాలలో వుంటున్నా అవినీతి మచ్చలేని వ్యక్తిగా పేరుగడించిన మేకపాటి రాజమోహన్‌రెడ్డికి పార్టీలకు అతీతంగా ప్రజల నుంచి ఆదరణ లభిస్తున్నది. సమస్యల పరిష్కారంలో ఆయన చూపిస్తున్న చొరవ, తీసుకొంటున్న శ్రద్ధ మేకపాటిని గెలుపు గుర్రం ఎక్కిస్తున్నాయి. ప్రాంతీయ తారతమ్యాలు లేకుండా, ఎక్కడ నుంచి పోటీచేసినా విజయాలను సొంతం చేసుకొంటున్న అరుదైన నేతగా ప్రజలు మేకపాటి రాజమోహన్‌రెడ్డిని గుర్తిస్తున్నారు. సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవడం ద్వారానే తమ కష్టాలు తీరి భవిష్యత్తులో వెలుగులు వస్తాయని, శాశ్వతంగా అభివృద్ధి జరుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఆ నమ్మకంతోనే ప్రచార సందర్భంగా పల్లె పల్లె తిరుగు తున్న మేకపాటికి జనం నీరాజనాలు పడుతున్నారు.

## అభివృద్ధి కాంగ్రెస్‌కే సాధ్యం

కేంద్ర, రాష్ట్రాలలో అభివృద్ధి జరగాలన్నా, ప్రజల కష్టాలు, ముఖ్యంగా పేదల కడగండ్లు తీరాలన్నా ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని మేకపాటి రాజమోహన్‌రెడ్డి తేల్చి చెప్పారు. పార్లమెంటు పరిధిలోకి వచ్చే శాసనసభ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్న ఆయనకు అనూహిత ప్రజాస్పందన విజయాలబాట పట్టిస్తున్నది. ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ మేకపాటి అభివృద్ధికే అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అర్థమయ్యేలా చెప్పుండడం ఆకట్టుకొంటున్నది. దేశంలోని, రాష్ట్రంలోని ప్రజలకు అభివృద్ధి అంటూ జరిగింది ఒక్క కాంగ్రెస్ పార్టీ వల్లనే, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అని మేకపాటి రాజమోహన్‌రెడ్డి తెలియజేస్తున్నారు. కేంద్రంలో సోనియా నేతృత్వంలో, ప్రధాని మన్మోహన్‌సింగ్ నాయకత్వంలో గల యుపిఏ ప్రభుత్వం చేపట్టిన పలు పథకాల వల్ల పేదలకు న్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో గతంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని



స్వగ్రామంలో మేకపాటి బ్రదర్స్ ప్రచారం.



గ్రామీణులను సమస్యలు అడిగి తెలుసుకొంటున్న మేకపాటి రాజమోహన్‌రెడ్డి.

విధంగా అభివృద్ధిని, ప్రజోపయోగ పథకాలను అమలుచేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందన్నారు.

## ప్రజల ముంగిటకు పథకాలు

గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ఎవరూ ఊహించని స్థాయిలో అభివృద్ధిని, ప్రజాకర్షక పథకాలను చేపట్టి ప్రజల మనసు గెలుచుకొన్న ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మేకపాటి రాజమోహన్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో ఏ పేదవాడు ఆకలితో అలమటించకూడదన్న భావంతో కిలో రెండు రూపాయలకు బియ్యం అందజేస్తున్నారని దీనివల్ల పేదల కుటుంబాలలో కష్టాలు తొలగాయన్నారు. పథకాల ఫలాలు నేరుగా ప్రజలకు అందాలన్న లక్ష్యంతో ఎలాంటి అక్రమాలకు, అవకతవకలకు తావులేకుండా అమలు చేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు.

కుటుంబ పోషణ కష్టంగా మారిన పేదలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు, వయోవృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు అధికమొత్తంలో పింఛన్లు అందజేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని ఉద్ఘాటించారు. అర్హులైన నిరుపేదలకు అధిక సంఖ్యలో రేషన్‌కార్డులు ఇచ్చిన ఘనత తమ పార్టీదేనన్నారు.

## అత్యవసర వైద్యసేవలు

పేద ప్రజలకు వైద్యం సకాలంలో అందక, ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య చికిత్స చేయించుకోలేక అవస్థలు పడుతూ ఆరోగ్యం దెబ్బతింటున్న దశలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి డాక్టర్‌గా ఆలోచించి చేపట్టిన అత్యద్భుతమైన పథకం ఆరోగ్యశ్రీ పథకం అని తన ప్రచార సందర్భంగా పలుచోట్ల తెలిపారు మేకపాటి రాజమోహన్‌రెడ్డి. ఆరోగ్యశ్రీ పథకం వల్ల చిన్నచిన్న జబ్బుల నుంచి గుండె శస్త్రచికిత్సల వరకు కార్పొరేట్ వైద్యం పేద ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు. ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా ప్రభుత్వమే అన్నీ భరించి వైద్య చికిత్సలు చేయించడమే ఈ పథకం ఉద్దేశం అన్నారు. అలాగే ప్రాణాపాయంలో వున్న వారికి అత్యవసర వైద్య సేవల కోసం 108, 104లను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్‌దేనని కొనియాడారు.

## రాహుల్ ప్రచారం

కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ కుమారుడు, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి రాహుల్‌గాంధి సైతం నెల్లూరులో జరిగిన సభలో మేకపాటి రాజమోహన్‌రెడ్డిని పార్లమెంటుకు గెలిపించాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మేకపాటిని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## అభివృద్ధి చేసి చూపిస్తా!

తనను పార్లమెంటు సభ్యునిగా గెలిపించినట్లయితే జిల్లాను అన్నివిధాల అభివృద్ధి చేసి చూపిస్తానని, ఇచ్చిన హామీని తప్పక నెరవేరుస్తానని, ప్రజల సమస్యలను పరిష్కరించి వారికి వెన్నుదన్నుగా నిలుస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నాడు మేకపాటి రాజమోహన్‌రెడ్డి. ఆయన చేస్తున్న వాగ్దానాలను వింటున్న ప్రజలు ఆయనపై నమ్మకముంచి విజయం సాధించేలా ఆశీర్వదిస్తున్నారు.



మేకపాటి బ్రదర్స్ కలిసి మెలిసి చేస్తున్న ప్రచారం



ప్రచార సభలో అనర్గళంగా మాట్లాడుతున్న మేకపాటి రాజమోహన్‌రెడ్డి.

Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.